# స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు ది.12-06-2019 బుధవారం సాయంత్రం గం.04-30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది: 07-06-2019. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/137- ది.31-05-2019 శుక్రవారం జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట.

2/138- విజయవాడ నగరపాలక సంస్థ నందు మొత్తము 42 ఆమోదించబడిన సీనియర్ అసిస్టెంట్ల పోస్టులు కలవనియూ సదరు పోస్టులను జూనియర్ అసిస్టెంట్స్ / టైపిస్ట్ / జూనియర్ స్టెనోస్ ల క్యాడర్ వారికి ప్రమోషన్లు ఇచ్చుట ద్వారా భర్తీ చేయవలసియున్నది.

| | | | |
|---|---|---|---|
| i) | పదవీ విరమణ మరియు రివర్షన్ సందర్భముగా ఖాళీ అయిన సీనియర్ అసిస్టెంటు పోస్టులు | - | 3 |
| ii) | సీనియర్ అసిస్టెంట్ పోస్టు నుండి సూపరింటెండెంట్ గా పదోన్నతి కారణముగా ఏర్పడే ఖాళీలు | - | 7 |
| iii) | డిసెంబర్-2019 వరకు పదవీ విరమణ చేయు సీనియర్ అసిస్టెంట్లు మరియు సూపరింటెండెంట్ స్థాయీ పోస్టులు | - | 7 |
| iv) | ప్రభుత్వము వారిచే సుమారుగా భర్తీ చేయవలసిన మునిసిపల్ కమీషనర్ గ్రేడ్-2 పోస్టులు | - | 3 |
| | | **మొత్తము** | **20** |

ఎ.పి.సబార్డినేట్ సర్వీసు రూలు, 1996 నందలి రూలు-6(b) ననుసరించి పోస్టులు భర్తీ చేయునప్పుడు ప్రస్తుతము ఉన్న ఖాళీలు, రాబోవు ఖాళీలు మరియు దీర్ఘకాలిక సెలవులో ఖాళీలను పరిగణనలోనికి తీసుకొని వాటికి 10% అదనముగా భవిష్యత్తులో ఏర్పడబోవు ఖాళీలను కూడా పరిగణనలోనికి తీసుకొని ప్యానల్ తయారు చేయవలసియున్నందున 23 మందితో కూడిన ప్యానలును ఆమోదము కొరకు సమర్పించడమైనది.

| వరుస నెం. | పేరు (సర్వశ్రీ) | హోదా | పుట్టిన తేది | జూనియర్ అసిస్టెంట్ / టైపిస్ట్ క్యాడరులో చేరిన తేది | సామాజిక వర్గము | ఎకౌంటు టెస్ట్ పాస్ అయినారా లేదా ? | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | B.S. భాస్కర్ | జూనియర్ అసిస్టెంట్ | 05-01-1973 | 08-07-1993 | OC | Passed | Awarded punishment for stoppage of 1) One AGI without cumulative effect C24-152445/16, Dt.28-04-17<br>2) One AGI with cumulative effect vide C7-138612/2010 dt.06-02-2018. |
| 2 | P. మధుసూదనరావు | జూనియర్ అసిస్టెంట్ | 28-10-1967 | 12-08-1993 | OC | Passed | |
| 3 | K. ఝాన్సీ రాణి | జూనియర్ స్టెనో | 02-12-1972 | 29-06-1994 | SC | Passed | |
| 4 | D.రోజ్ లిన్ | జూనియర్ అసిస్టెంట్ | 10-08-1973 | 13-06-1995 | BC | Passed | |
| 5 | V. లక్ష్మీ నారాయణ | జూనియర్ అసిస్టెంట్ | 14-05-1962 | 07-08-1995 | BC-D | No.<br><br>Exempted on crossing 45 years of age. | |
| 6 | V.I. లెనిన్ | జూనియర్ అసిస్టెంట్ | 22-07-1974 | 11-08-1995 | SC | Passed | Charges pending on the allegation handing over of new K.G. Market Cellar Parking. (File No. C1-131365/15) to lease. Inquiry report received reserved for discussions still pending with Estate Officer. |
| 7 | M.మాధురి | జూనియర్ అసిస్టెంట్ | 25-01-1977 | 06-10-1995 | SC | Passed | |
| 8 | V.S. ఉమామహేశ్వరి | జూనియర్ అసిస్టెంట్ | 17-08-1973 | 19-10-1995 | SC | Passed | |
| 9 | K. వినయ్ కుమార్ | జూనియర్ అసిస్టెంట్ | 01-06-1975 | 30-11-1995 | BC-C | Passed | Suspension on 13-06-2018 and reinstated to duty on 31-12-2018 regarding collection of beneficiary contribution under JNNURM housing scheme. VAS is appointed as Inquiry Officer inquiry report is pending. |
| 10 | V. శ్రీనివాస రాజు | జూనియర్ అసిస్టెంట్ | 04-06-1965 | 05-01-1996 | OC | Passed | |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 11 | B.శ్రీనివాస రావు | జూనియర్ అసిస్టెంట్ | 20-11-1964 | 25-01-1996 | SC | Paper-I Passed & 45 years crossed | |
| 12 | B. ఉదయ్ భాస్కర్ | జూనియర్ అసిస్టెంట్ | 30-01-1978 | 23-05-1996 | OC | Passed | |
| 13 | K.సురేంద్ర కుమార్ | జూనియర్ అసిస్టెంట్ | 15-01-1968 | 23-02-1996 AN | SC | Passed | |
| 14 | D.చంద్రశేఖర్ | జూనియర్ అసిస్టెంట్ | 15-09-1961 | 15-05-1996 | SC | No.<br><br>Exempted on crossing 45 years of age. | |
| 15 | K.మహాదేవ్ శర్మ | జూనియర్ అసిస్టెంట్ | 27-08-1976 | 05-06-1996 | OC | Passed | |
| 16 | సయ్యద్ మెహబూబ్ | జూనియర్ అసిస్టెంట్ | 16-04-1975 | 05-06-1996 | OC | Passed | |
| 17 | B. రాజేశ్వరి | జూనియర్ అసిస్టెంట్ | 12-11-1960 | 11-07-1996 | SC | Passed | |
| 18 | రాజులపాటి శ్రీనివాస రావు | జూనియర్ అసిస్టెంట్ | 06-06-1965 | 08-08-1996 | BC-B | Passed | |
| 19 | M. జగదీశ్ కుమార్ | జూనియర్ అసిస్టెంట్ | 12-08-1966 | 17-08-1996 | OC | Passed | |
| 20 | K.రాంబాబు | జూనియర్ అసిస్టెంట్ | 05-05-1972 | 19-08-1996 | BC-D | No.<br><br>Exempted on crossing 45 years of age. | |
| 21 | K.కళ్యాణ్ చక్రవర్తి | జూనియర్ అసిస్టెంట్ | 01-11-1975 | 12-11-1996 | BC-D | Passed | |
| 22 | N. నాగరాజు | జూనియర్ అసిస్టెంట్ | 15-01-1964 | 24-01-1997 | SC | Passed | |
| 23 | A.రామమోహన్ | టైపిస్ట్ | 15-01-1962 | 29-04-1997 | OC | Passed | |

G.O.Ms.No.5, ది.04-02-2003 మరియు G.O.Ms.No.2, Dt.09-01-2004 ప్రకారము 5 పోస్టులకు మించి ఉన్న అన్ని ప్రమోషన్ పోస్టుల యందు ప్రభుత్వ నిబంధనల ప్రకారము ఆయా క్యాడర్లలో కమ్యూనిటీ అడక్వసి ప్రకారము SC-15% మరియు ST-6% పోస్టులు పూరించవలసినది. ప్రస్తుతము SC మరియు ST ల కమ్యూనిటీ అడక్వసి సరిపోయినది.

పై టేబుల్ వరుస నెం.1 నందు శ్రీ B.S. భాస్కర్, జూనియర్ అసిస్టెంట్ వారికి ఒక వార్షిక ఇంక్రిమెంట్ ను తాత్కాలికముగా ప్రాతిపదికపై నిలుపుదల చేస్తూ ఈ కార్యాలయపు ఉత్తర్వులు Rc.C24-152445/2016, ది.28-04-2017 మరియు ఒక వార్షిక ఇంక్రిమెంట్ ను శాశ్వత ప్రాతిపదికపై నిలుపుదల చేస్తూ ఈ కార్యాలయపు ఉత్తర్వులు Rc.C7-138612/2010, ది.06-02-2018 ప్రకారము నిలుపుదల చేయబడినందున ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం వారికి ది.28-04-2017 నుండి 3 సంవత్సరముల పాటు ప్రమోషన్ నిలుపుదల చేయవలెను.

ప్రస్తుతము రోస్టర్ పాయింట్ నెం.62 నుండి భర్తీ చేయవలసియున్నది.

కావున, పై పేర్కొనిన 23 మందితో కూడిన జనరల్ ప్యానల్ ను ఆమోదము కొరకు మరియు సదరు ఖాళీలను భర్తీ చేయుటకు స్థాయీ సంఘం వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(C1-41594-04 ENo.10756)

3/139- శ్రీ పి.వి.యస్.సాయిబాబు, ఫైర్ మన్ గారు తన అర్జీ నందు వారు ది:19-07-2018 నుండి ది:23-07-2018 వరకు "Umbilical Hernia" వైద్యము నిమిత్తము సన్ రైజ్ హాస్పిటల్, విజయవాడ నందు చికిత్స చేయించుకున్నట్లు తెలియపరుచుచూ, సదరు వైద్యము నిమిత్తము ఖర్చు చేసిన మొత్తము రూ.39,933/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధించిన బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా, వారి లేఖ సెం. ఆర్.సి.సెం.212/MR/ G6II/19, తేది:23-02-2019 నందు శ్రీ పి.వి.యస్.సాయిబాబు, ఫైర్ మన్ కు మెడికల్ ఖర్చుల క్రింద రూ.25,000/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్స్ రూల్స్ 1972 ననుసరించి సిఫార్సు చేసినారు.

కావున, ది సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.25,000/-లను (ఇరవై ఐదు వేల రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంట్ ఖర్చు క్రింద శ్రీ పి.వి.యస్.సాయిబాబు, ఫైర్ మన్ కు చెల్లించుటకుగాను స్టాండింగ్ కమిటీ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C5-137304/2018)

4/140- శ్రీ వి.శ్రీనివాసరావు, వర్క్ ఇన్స్ పెక్టర్ గారు తన అర్జీ నందు వారు ది:28-12-2017 నుండి ది:18-05-2018 వరకు "CAD-Acute inferior Wall Myocardial infarction" వైద్యము నిమిత్తము ప్రవీణ్ కార్డియాక్ సెంటర్, విజయవాడ నందు చికిత్స చేయించుకున్నట్లు తెలియపరుచుచూ, సదరు వైద్యము నిమిత్తము ఖర్చు చేసిన మొత్తము రూ.10,772/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధించిన బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా, వారి లేఖ సెం. ఆర్.సి.సెం.221/MR/ G6II/19, తేది: -03-2019 నందు శ్రీ వి.శ్రీనివాసరావు, వర్క్ ఇన్స్ పెక్టర్ కు మెడికల్ ఖర్చుల క్రింద రూ.8,468/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్స్ రూల్స్ 1972 ననుసరించి సిఫార్సు చేసినారు.

కావున, ది సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.8,468/-లను (ఎనిమిది వేల నాలుగు వందల అరవై ఎనిమిది రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంట్ ఖర్చు క్రింద

శ్రీ వి.శ్రీనివాసరావు, వర్క్ ఇన్స్ పెక్టర్ కు చెల్లించుటకుగాను స్టాండింగ్ కమిటీ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C5-124094/2018)

5/141- శ్రీ యం.వెంకటేశ్వర్లు, పార్కు సూపర్ వైజర్-II గారు తన అర్జీ నందు వారు ది:24-11-2018 నుండి ది:04-12-2018 వరకు "Big Cystic Lesion right lobe liver (?Hydatid)" వైద్యము నిమిత్తము శ్రీ గాయత్రి హాస్పిటల్, విజయవాడ నందు ఇన్ పేషంటుగా చికిత్స చేయించుకున్నట్లు తెలియపరుచుచూ, సదరు వైద్యము నిమిత్తము ఖర్చు చేసిన మొత్తము రూ.1,62,778/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధించిన బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, డాక్టర్ NTR వైద్యసేవ ట్రస్ట్, గుంటూరు వారికి పంపగా, వారు వారి యొక్క లేఖ నెం.APMR00008096/ 18/Dr.NTRVST/EHS/MR/2019, తేది:19-04-2019 నందు శ్రీ యం.వెంకటేశ్వర్లు, పార్కు సూపర్ వైజర్-II కు మెడికల్ ఖర్చుల క్రింద రూ.71,650/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటేడ్ మెడికల్ అటెండెన్స్ రూల్స్ 1972 ననుసరించి సిఫార్సు చేసినారు.

కావున, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, డాక్టర్ NTR వైద్యసేవ ట్రస్ట్, గుంటూరు వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.71,650/-లను (డెబ్బై ఒక వెయ్యి ఆరు వందల యాభై రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంట్ ఖర్చు క్రింద శ్రీ యం.వెంకటేశ్వర్లు, పార్కు సూపర్ వైజర్-II కు చెల్లించుటకుగాను స్టాండింగ్ కమిటీ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C22-104856/2019)

6/142- శ్రీ యం.గోపి, గార్డినరు గారు తన అర్జీ నందు వారి భార్య శ్రీమతి యం.ధనలక్ష్మి ది:31-07-2018 నుండి ది:08-08-2018 వరకు "Severe Aortic Stenosis, Good LV Systolic Function" వైద్యము నిమిత్తము హార్ట్ కేర్ సెంటర్, విజయవాడ నందు చికిత్స చేయించుకున్నట్లు తెలియపరుచుచూ, సదరు వైద్యము నిమిత్తము ఖర్చు చేసిన మొత్తము రూ.2,64,084/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధించిన బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, డాక్టర్ NTR వైద్యసేవ ట్రస్ట్, గుంటూరు వారికి పంపగా, వారు వారి యొక్క లేఖ నెం.APMR00007431/18/ Dr.NTRVST/EHS/MR/2019, తేది:08-04-2019 నందు శ్రీ యం.గోపి, గార్డినరు కు మెడికల్ ఖర్చుల క్రింద రూ.2,00,000/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటేడ్ మెడికల్ అటెండెన్స్ రూల్స్ 1972 ననుసరించి సిఫార్సు చేసినారు.

కావున, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, డాక్టర్ NTR వైద్యసేవ ట్రస్ట్, గుంటూరు వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.2,00,000/-లను (రెండు లక్షల రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంట్ ఖర్చు క్రింద శ్రీ యం.గోపి, గార్డినరుకు చెల్లించుటకుగాను స్టాండింగ్ కమిటీ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C22-101085/2019)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

స్థాయీ సంఘ ఛైర్మన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, అందరు అధికారులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, కమీషనరు గారి టేబులుకు సమర్పించడమైనది.
,, నోటీసు బోర్డుకు.

ది. 12-06-2019 బుధవారం సాయంత్రం **గం.**04.30 **ని.లకు** జరుగు

స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ ఛైర్మన్ మరియు

మేయరు గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

***

7/143- విజయవాడ నగరపాలక సంస్ధకు చెందిన ఆస్తులను సంరక్షించుటకుగాను కమీషనరు గారి బంగ్లా నందు 3, మాకినేని బసవ పున్నయ్య మునిసిపల్ స్టేడియం సింగ్ నగర్ నందు 3, ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం నందు 4, చెన్నుపాటి రామకోటయ్య మునిసిపల్ ఇండోర్ స్టేడియం నందు 2, రామరాజ్యనగర్ మునిసిపల్ మెటర్నిటీ హోమ్ నందు 1, కొడాలి పున్నయ్య మునిసిపల్ మెటర్నిటీ హోమ్ నందు 2, రాజీవ్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు 2, గురునానక్ నగర్ స్విమింగ్ పూల్ నందు 2, షేక్ రాజా మునిసిపల్ మెటర్నిటీ హోమ్ కొత్తపేట నందు 3 మరియు సర్ విజ్జి స్విమింగ్ పూల్ నందు 2, మొత్తము 24 మంది సెక్యూరిటి సిబ్బంది విధులు నిర్వహించుట జరుగుచున్నది.

సదరు వర్కర్లను సరఫరా చేయుచున్న ఘూర్ఖాస్ సెక్యూరిటి సర్వీస్ వారి కాల పరిమితి ది.28.02.2019 నాటికి ముగిసినది. సదరు సెక్యూరిటి సిబ్బంది సేవలు అవసరమై వున్నందున చీఫ్ ఇంజనీర్ వారి ద్వారా E-PROCUREMENT టెండర్లు ఆహ్వానించుటకు సమయము పట్టును. కావున, పాత అగ్రిమెంట్ నిభందనల ప్రకారము మార్చి 2019, ఏప్రిల్ 2019, మరియు మే 2019 నెలలకు చెల్లించిన రూ.9,32,622/-లు క్రమబద్ధం చేయుటకును, మరియూ ఇంకా 2 నెలలు అనగా ది.01.06.2019 నుండి ది.31.07.2019 వరకు ఘూర్ఖాస్ సెక్యూరిటి సర్వీస్ వారి ద్వారానే వేతనములు చెల్లించుటకును అందులకు అగు వ్యయము రూ.6,21,748/-లు మంజూరు చేయుటకుగాను 2019-2020 బడ్జెట్ నందు రూ.42,00,000/-లు చూపబడినదనియు తెలుపుతూ స్టాండింగ్ కమిటి వారి ముందుంచిన ఆఫీస్ సూచన చదవడమైనది.

(ఆర్.సి.యఫ్ 15-123694/16)

8/144- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన గాంధీజీ మునిసిపల్ హైస్కూల్ బిల్డింగ్ మొదటి అంతస్థు నందు గల 3720 చ.మీ.ల స్థలములో గల 23 రూములు మరియు 6020 చ.మీ.ల ఖాళీ స్థలమును M/s.B.R.G.K.S.V.Educational Society వారికి జూనియర్ మరియు డిగ్రీ మహిళా కళాశాల నిర్వహించుటకుగాను ది.31-01-1991 నుండి ది.30-01-2016 వరకు 25 సంవత్సరములకు లీజుకు కేటాయించబడినది. మరియు ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms.No.299, dt.29-04-1993 ప్రకారము అనుమతి మంజూరు చేయడమైనది. లీజు అద్దె సంవత్సరమునకు రూ.27,020/-లుగా నిర్ణయింపబడి సదరు లీజు అద్దె ప్రతి మూడు సంవత్సరములకు 33 1/3% ప్రకారము పెంచుతూ 25 సంవత్సరముల వరకు లీజు మంజూరు చేయడమైనది. ప్రస్తుత లీజు కాలము ది.31-01-2016తో ముగిసినది మరియు లీజు కాలము ముగిసే నాటికి రూ.2,03,500/-లు చెల్లించియున్నారు.

Govt.Memo No.18181/J2/2014, MA&UD(J2) Department, Dt.03-06-2016 ప్రకారము లీజుదారుని అభ్యర్ధన మేరకు M/s.B.R.G.K.S.V.Educational Society వారికి విద్యా సంవత్సరము పూర్తి అగువరకు అనగా ఏప్రిల్, 2017 వరకు ప్రత్యేక లీజు క్రింద పరిగణిస్తూ లీజు పొడిగించడమైనది మరియు నగరపాలక సంస్థ సదరు లీజు విషయమై ప్రభుత్వమునకు తదుపరి ఆదేశముల కొరకు లేఖ వ్రాయుట జరిగినది.

ప్రభుత్వము వారు పై విషయములను పరిశీలించి, ప్రభుత్వము వారు G.O.Ms.No.16, MA & UD (J2) Department, Dt.07-01-2019లో సెక్షన్ 148 (3), GHMC Act, 1955 సవరించబడిన Act No.15 of 2013 ప్రకారము గాంధీజీ మహిళా కళాశాల లీజు కాలము మరియొక 25 సంవత్సరములు పొడిగిస్తూ ఉత్తర్వులు మంజూరు చేయడమైనది మరియు గాంధీజీ మహిళా కళాశాల ఎడ్యుకేషనల్ సొసైటీ వారు ప్రతి సంవత్సరము 25% సీట్లు రిజర్వేషన్ విజయవాడ నగరపాలక సంస్థ విద్యార్ధులకు కేటాయించవలసినదిగా నిబంధన విధించుచూ మరియు యితర నియమ నిబంధనలు అనుసరించవలసినదిగా కమీషనరు, విజయవాడ నగరపాలక సంస్థకు ఆదేశములు జారీ చేయటమైనది.

గాంధీజీ మహిళా కళాశాల లీజుకాలము ది.30-01-2016తో ముగిసినందున ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము రెండు పర్యాయములు అనగా ది.31-01-2015 నుండి ది.30-01-2018 వరకు మరియు ది.31-01-2018 నుండి ది.30-01-2021 వరకు గాంధీజీ మహిళా కళాశాల లీజు అద్దె 33 1/3% పెంచుతూ నిర్ణయము తీసుకొనవలసి వున్నది. ఆ విధముగా ది.31-01-2015 నాటికి కలిగియున్న అద్దె రూ.2,03,500/-లపై 33 1/3% పెంపుదల ప్రకారము ది.31-01-2015 నుండి ది.30-01-2018 వరకు అద్దె రూ.2,72,000/-లు, మరలా ది.31-01-2018 నుండి ది.30-01-2021 వరకు 33 1/3% అద్దె పెంపుదల ప్రకారము రూ.3,65,000/-లు లీజు అద్దె నిర్ణయించవలసియున్నది. ప్రస్తుతము లీజుదారుడు పైన తెలిపిన రెండు పర్యాయములకు సంబంధించిన అద్దె పెంపుదల చేసుకొని రూ.3,65,000/-లను ది.30-01-2019 వరకు నగరపాలక సంస్థకు లీజు అద్దె చెల్లించుచున్నారు.

ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms.No.16, MA & UD (J2) Department, Dt.07-01-2019ను స్థాయీ సంఘము నందు రికార్డు చేయుటకు మరియు పైన తెలిపిన లీజుకాలము ది.31-01-2015 నుండి ది.30-01-2018 వరకు మరియు ది.31-01-2018 నుండి ది.30-01-2021 వరకు 33 1/3% పెంపుదల ప్రకారము వచ్చిన ప్రస్తుత లీజు అద్దె రూ.3,65,000/-లుగా నిర్ణయించి, ప్రతి సంవత్సరము 25% సీట్లు రిజర్వేషన్ విజయవాడ నగరపాలక సంస్థ విద్యార్ధులకు కేటాయించు విధముగా లీజు కాలము పొడిగించుటకుగాను మరియు గత లీజు అగ్రిమెంటులోని నియమ నిబంధనల ప్రకారము లీజు అగ్రిమెంటును చేసుకొనుటకు తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచటమైనది.

సదరు విషయమై స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.135, తేది.31-05-2019 ద్వారా “వాయిదా వేయుచూ, ప్రస్తుత లీజు రేటు నిర్ణయించి తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది” అని తీర్మానించియున్నారు.

గాంధీజీ మహిళా కళాశాల 23 గదుల కట్టుబడి విస్తీర్ణము – 12,167 చ.గ.లు + ఓపెన్ కారిడార్ విస్తీర్ణము 3,791 చ.గ.లు మొత్తము 15,958 చ.గ.లు. ప్రభుత్వ రిజిస్ట్రారు ఆఫీసు వారి మార్కెట్టు రేటు చ.గ. రూ.57,200/- లు కలిగియున్నది. గాంధీజీ మహిళా కళాశాల ప్రస్తుత లీజు రేటు G.O.Ms.No.56 MA & UD Dept., dt.05-02-2011 ప్రకారము లెక్కించగా చ.అ.నకు రూ.53/-ల వరకు వచ్చుచున్నది. మరియు ఆ విధముగా కట్టుబడి వరకు లెక్కించినచో అద్దె రూ.6,44,851/-లు వచ్చుచున్నది. ప్రస్తుతము లీజుదారుడు చ.అ.నకు రూ.30/-లు కలిగి ఒక సంవత్సరమునకు అద్దె రూ.3,65,000/-లు కార్పోరేషనుకు చెల్లించుచున్నారు.

ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms.No.16, MA & UD (J2) Department, Dt.07-01-2019ను స్థాయీ సంఘము నందు రికార్డు చేయుటకు మరియు గాంధీజీ మహిళా కళాశాల లీజుకాలము ది.31-01-2015 నుండి ది.30-01-2018 వరకు మరియు ది.31-01-2018 నుండి ది.30-01-2021 వరకు 33 1/3% పెంపుదల ప్రకారము లీజు పొడిగించి, ప్రస్తుత లీజు అద్దె రూ.____________/-లుగా నిర్ణయించి, ప్రతి సంవత్సరము 25% సీట్లు రిజర్వేషన్ విజయవాడ నగరపాలక సంస్థ విద్యార్థులకు కేటాయించు విధముగా లీజు కాలము పొడిగించుటకుగాను మరియు గత లీజు అగ్రిమెంటులోని నియమ నిబంధనల ప్రకారము లీజు అగ్రిమెంటును చేసుకొనుటకు తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచటమైనది.

(Rc.N5-2632/1991)

9/145- **విజయవాడ నగరపాలక సంస్థ <u>మెయిన్ ఆఫీసు ముందు భాగమున ఇరువైపుల రోడ్డు మార్జిన్</u>** ల పార్కింగు ప్రదేశముల నందు పార్కింగు ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలమునకు లీజుకి కేటాయించుటకు టెండర్లను ఆహ్వానించుటకు ది.16-02-2019న టెండరు-కం-బహిరంగ వేలము నోటీసును ఆంధ్రజ్యోతి దినపత్రిక నందు ప్రచురించటమైనది. సదరు టెండరు-కం-బహిరంగ వేలము వివరములను నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచటమైనది. స్థాయీ సంఘము వారు "పార్కింగు ఫీజు వివరములతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది" అని సదరు తీర్మానమును చదవడమైనది. తీర్మానము నెం.16, తేది.31-05-2019 ద్వారా ఆమోదించినారు.

ఇందుపై, పైన తెలియచేయబడిన పార్కింగు ప్రదేశములో అనగా విజయవాడ నగరపాలక సంస్థ మెయిన్ ఆఫీసు ముందు భాగమున ఇరువైపులా రోడ్డు మార్జిన్ ల నందు ద్విచక్ర వాహనములను మాత్రమే పార్కింగుకు అనుమతించడమైనది. సదరు పార్కింగు ప్రాంతముల నందు కాంట్రాక్టరు పార్కింగు ఫీజు వసూలు చేయవలసిన రేట్లు ఈ క్రింది తెలియచేయబడిన విధముగా ప్రతిపాదన చేయడమైనది.

ద్విచక్ర వాహనములకు ప్రతి నాలుగు గంటలకు రూ.5/-లు, సైకిలు నకు ప్రతి ఐదు గంటలకు రూ.5/-లు.

**టెండరు-కం-బహిరంగ వేలము వివరములు:**

| వ. సెం. | టెండరుదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన కనీస గుడ్ విల్ రూ. | బహిరంగ వేలములో కోట్ చేసిన మొత్తము రూ. | సీలు టెండరులో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 1 | Clean Park India (PVT) limited, Chennai. Rep.by Basavaraju Sai Sundar | 1,68,000 | **1,74,000** | 1,73,000 | 42,000 |
| 2 | J.V.V.Durga Narasimha Rao | 1,68,000 | 1,72,000 | 1,69,500 | 42,000 |

పై పట్టికలో తెలియజేయబడిన ప్రకారము హెచ్చు పాటదారు అయిన M/s. Clean Park India (PVT) Ltd., Chennai, Rep. by Basavaraju Sai Sundar గారు రూ.1,74,000/-లు బహిరంగ వేలములో ఆఫరు చేసినందున వారిని హెచ్చు టెండరుదారునిగా గుర్తించటమైనది మరియు టెండరు నిబంధనల ప్రకారము, ఆఫరు చేసిన మొత్తములో 50% అనగా రూ.87,000/-లను డిమాండ్ డ్రాఫ్ట్ ల ద్వారా నగరపాలక సంస్థకు చెల్లించినారు. బ్యాలెన్సు లీజు మొత్తము మరియు అమలులో ఉన్న GST తో కలిపి చెల్లించు పద్ధతిపై ఒక సంవత్సర కాలమునకు లీజుకు కేటాయించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N2-112781/2019)

10/146- శ్రీమతి వడ్డాది రమణమ్మ, పి.హెచ్.వర్కరు,కోడ్ నెం.2917 గా విజయవాడ నగర పాలక సంస్థలో పని చేయుచున్నారు. తన అత్యవసర వైద్య ఖర్చులు అనగా "CAD UNSTABLE ANGINA AND MILD LVD" నిమిత్తం Heart Care Centre, Vijayawada నందు ది. 20-07-2018 నుండి ది. 31-07-2018 వరకు మొత్తము రూ.2,15,919/-లు ఖర్చు అయినదనియు సదరు మొత్తము రీయింబర్స్ చేయవలసినదిగా కోరియున్నారు.

సదరు బిల్లులను ది చీఫ్ మెడికల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డా.ఎన్.టి.ఆర్. వైద్య సేవ ట్రస్టు, గుంటూరు వారికి స్క్రూటినీ నిమిత్తము పంపగా సదరు బిల్లులను పరిశీలించి ప్రభుత్వం వారి ఉత్తర్వులు, G.O.Ms.No. 74, HM & FW(K1) DEPT, Dt. 15.03.2005 / G.O.Ms. No.180 HM&FW (K1) Dept. dt.11-05-2006 / G.O.Ms No.105 HM&FW (K1) Dept. dt.09-04-2007 / G.O.Ms.No.68,HM &FW(K1)Dept. dt.28.03.2011 ప్రకారము రూ.1,85,269/-లు మాత్రమే చెల్లించవచ్చునని వారి లేఖ నెంబర్ .Lr No.APMR00007858/18/Dr.NTRVST/EHS/MR/2019, dt.29-04-2019 ద్వారా తెలియజేసినారు.

కావున, శ్రీమతి వడ్డాది రమణమ్మ, పి.హెచ్.వర్కరు, కోడ్ నెం.2917 గారికి తన వైద్య ఖర్చుల నిమిత్తం రూ.1,85,269/-లు చెల్లించవచ్చునని ఆంధ్ర ప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్స్ రూల్స్ 1972 ననుసరించి సిఫార్సు చేసినారు. కావున, చీఫ్ మెడికల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డా.ఎన్.టి.ఆర్. వైద్య సేవ ట్రస్టు, గుంటూరు వారు స్క్రూటినీ తదుపరి మంజూరు చేసిన మొత్తం రూ.1,85,269/-లు మెడికల్ రీయంబర్సుమెంట్ ఖర్చు క్రింద శ్రీమతి వడ్డాది రమణమ్మ, పి.హెచ్.వర్కరు, కోడ్ నెం.2917, వైద్య ఖర్చుల నిమిత్తం వారికి చెల్లించుటకు గాను స్టాండింగ్ కమిటి వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది .

(RC.F5-137812/2018)

11/147- శ్రీమతి చెన్న సావిత్రి, పి.హెచ్.వర్కరు, కోడ్ నెం.3171 గా విజయవాడ నగరపాలక సంస్థలో పని చేయుచున్నారు. తన అత్యవసర వైద్య ఖర్చులు అనగా "OBSTUCTIVESLEEPAPOEA" Treatment నిమిత్తం పూర్ణ హార్ట్ కేర్ సెంటర్, విజయవాడ నందు ది.29-01-2018 నుండి ది.03-02-2018 వరకు మొత్తము రూ.61,428/-లు ఖర్చు అయినదనియు సదరు మొత్తము రీయింబర్స్ చేయవలసినదిగా కోరియున్నారు.

సదరు బిల్లులను ది చీఫ్ మెడికల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డా.ఎన్.టి.ఆర్. వైద్య సేవ ట్రస్టు, గుంటూరు వారికి స్క్రూటినీ నిమిత్తము పంపగా సదరు బిల్లులను పరిశీలించి ప్రభుత్వం వారి ఉత్తర్వులు, G.O.MS.NO. 74, HM & FW(K1) DEPT, Dt. 15.03.2005 / G.O.Ms No.180 HM&FW (K1) Dept. dt.11-05-2006 / G.O.Ms No.105 HM&FW (K1) Dept. dt.09-04-2007 / G.O.Ms.No.68,HM &FW(K1)Dept. dt.28.03.2011 ప్రకారము రూ.54,428/-లు మాత్రమే చెల్లించవచ్చునని వారి లేఖ నెంబర్ .Lr No.APMR00007169/18/ Dr.NTRVST/EHS/MR/2019, dt. 08-04-2019 ద్వారా తెలియజేసినారు.

కావున, శ్రీమతి చెన్న సావిత్రి, పి.హెచ్.వర్కరు, కోడ్ నెం.3171 గారికి తన వైద్య ఖర్చుల నిమిత్తం రూ.54,428/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్స్ రూల్స్ 1972 నను సరించి సిఫార్సు చేసినారు. కావున, చీఫ్ మెడికల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డా.ఎన్.టి.ఆర్. వైద్య సేవ ట్రస్టు, గుంటూరు వారు స్క్రూటినీ తదుపరి మంజూరు చేసిన మొత్తం రూ.54,428/-లు మెడికల్ రీయింబర్సుమెంట్ ఖర్చు క్రింద శ్రీమతి చెన్న సావిత్రి, పి.హెచ్.వర్కరు, కోడ్ నెం.3171, వైద్య ఖర్చుల నిమిత్తం వారికి చెల్లించుటకుగాను స్టాండింగ్ కమిటి వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(RC.F5-125875/2018)

12/148- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.27-05-2019 నుండి ది.09-06-2019వ తేదీతో ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.

[Rc.E.O.A. No.1/96 (B2)]

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

**పుర పరిపాలనా శాఖ**

నుండి:
శ్రీ జి.చంద్రయ్య,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
గౌరవనీయులైన స్థాయీ సంఘు చైర్మన్
మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘు సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**తేది: 12-06-2019**

ఆర్యా/ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘు సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

<> <> <>

ది.12-06-2019 బుధవారం సాయంత్రం గం.04-30 ని.లకు జరిగిన స్థాయీ సంఘు సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: డిప్యూటీ మేయరు గారికి,
,, : అందరు అధికారులకు.
,, : కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.12-06-2019 బుధవారం సాయంత్రం గం.04-30 లకు జరిగిన స్థాయీ సంఘు సాధారణ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/137 | ధృవీకరించడమైనది. |
| 2/138 | ఆమోదించడమైనది. |
| 3/139 నుండి 6/142 | ఆమోదించడమైనది. |

| అదనపు అంశములు | |
|---|---|
| 7/143 | వాచ్ మేన్ లు యూనిఫారం ధరించి (డ్రస్ కోడ్ తో) డ్యూటీ చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 8/144 | ఒక చ.అ. నకు రూ.41/-లు (నలభై ఒక్క రూపాయిలు) చొప్పున ఒక సంవత్సరమునకు రూ.4,98,847/-లుగా అద్దె నిర్ణయించటమైనది. ఆ ప్రకారం లీజుదారుని నుండి అద్దె వసూలు చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 9/145 | ద్విచక్ర వాహనమునకు ప్రతి 4 గంటలకు రూ.5/-లు, సైకిల్ కు ప్రతి 8 గంటలకు రూ.5/-లు రేటు నిర్ణయించి ఒక సంవత్సర కాలమునకు లీజు కేటాయించుటకు తీర్మానించడమైనది. |
| 10/146 & 11/147 | ఆమోదించడమైనది. |
| 12/148 | రికార్డు చేయడమైనది. |

సం./- కోనేరు శ్రీధర్,
స్థాయీ సంఘు చైర్మన్ మరియు మేయర్,
నగరపాలక సంస్థ, విజయవాడ.

//నకలు//

సెక్రటరీ,
నగరపాలక సంస్థ, విజయవాడ.

**ఎజెండా లోని 12/148 వ అంశమునకు అనుబంధం:**

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.27-5-2019 నుండి 9-6-2019 వ తేదితో ముగియు వారాంతపు జమ ఖర్చు వివరములు (1)

| వ. నెం. | వివరములు | 27-5-2019 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 9-6-2019 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 1 | జనరల్ ఫండ్స్ | | | | | |
| a | జనరల్ ఫండ్స్ | 5,18,00,450 | 10,47,27,456 | 15,65,27,906 | 9,34,05,082 | 6,31,22,824 |
| b | పి. ఎఫ్. అక్కౌంట్ (PF Account) | 8,08,67,910 | | 8,08,67,910 | 15,23,832 | 7,93,44,078 |
| 2 | 14 వ ఆర్థిక సంఘము (14th Finance) | 146,07,84,363 | | 146,07,84,363 | 2,34,05,925 | 143,73,78,438 |
| 3 | ఇతర ఫండ్స్ | | | | | |
| 1 | జక్కంపూడి లే అవుట్ (Jakkampudi Layout) | 14,044 | | 14,044 | | 14,044 |
| 2 | జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం (JnNURM) | 2,09,843 | | 2,09,843 | | 2,09,843 |
| 3 | ఎస్.బి.ఐ.( జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం ) హౌసింగ్ లోన్ | 16,75,43,394 | | 16,75,43,394 | 37,38,575 | 16,38,04,819 |
| 4 | యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P. Grants) | 2,50,925 | | 2,50,925 | | 2,50,925 |
| 5 | ఎస్.జె.ఎస్.ఆర్.వై.ఫండ్స్ (SJSRY) | 3,23,61,000 | | 3,23,61,000 | | 3,23,61,000 |
| 6 | రే (RAY) | 1,12,13,000 | | 1,12,13,000 | | 1,12,13,000 |
| 7 | ఎ సి డి పి / ఎస్ డి ఎఫ్ (ACDP/SDF) | 64,72,000 | | 64,72,000 | | 64,72,000 |
| 8 | రోడ్డు గ్రాంట్ (Road Grant) | 29,95,443 | | 29,95,443 | 13,42,887 | 16,52,556 |
| 9 | స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) | 24,30,433 | | 24,30,433 | | 24,30,433 |
| 10 | లబ్దిదారుల వాటా (జె .ఎన్. ఎన్. యు. ఆర్ .యం) | 86,17,000 | | 86,17,000 | 1,22,424 | 84,94,576 |
| 11 | జాతీయ పట్టణ జీవనోపాధి పథకము (NULM) | 37,61,000 | | 37,61,000 | | 37,61,000 |
| 12 | జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 6,01,966 | | 6,01,966 | | 6,01,966 |
| 13 | సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | | 31,313 | | 31,313 |

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.27-5-2019 నుండి 9-6-2019 వ తేదితో ముగియు వారాంతపు జమ ఖర్చు వివరములు (2)

| వ. నెం. | వివరములు | 27-5-2019 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 9-6-2019 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 14 | ఉడా కాలనీ పనులు (UDA Colony Works) | 2,61,000 | | 2,61,000 | | 2,61,000 |
| 15 | ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 1,97,88,000 | | 1,97,88,000 | | 1,97,88,000 |
| 16 | సి. ఆర్ . డి . ఎ. ఫండ్స్ (CRDA Funds) | 16,000 | | 16,000 | | 16,000 |
| 17 | కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్ట పరిహారము | 86,26,795 | | 86,26,795 | | 86,26,795 |
| 18 | కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్ ల అభివృద్ధి నిమిత్తం | 29,34,221 | | 29,34,221 | | 29,34,221 |
| 19 | యం పి కేశినేని నాని ఫండ్స్ (M.P.Grant K.Nani) | 1,14,11,000 | | 1,14,11,000 | 6,27,521 | 1,07,83,479 |
| 20 | హడ్కో సి యస్ ఆర్ ఫండ్స్ (HUDCO CSR) | 63,000 | | 63,000 | | 63,000 |
| 21 | బి పి యస్ అక్కౌంట్ (BPS Account) | 3,35,71,288 | | 3,35,71,288 | | 3,35,71,288 |
| 22 | యన్ యు హెచ్ యం అక్కౌంట్ (NUHM) | 13,05,582 | | 13,05,582 | | 13,05,582 |
| 23 | స్వచ్చాంధ్ర ఫండ్స్ (Swatchandhra Funds) | 1,17,82,000 | | 1,17,82,000 | 16,27,111 | 1,01,54,889 |
| 24 | కృష్ణా పుష్కరం -2016 నిధులు | 10,13,019 | | 10,13,019 | | 10,13,019 |
| 25 | మహిళా పార్లమెంటు సదస్సు 2017 నిర్వహణ కొరకు | 32,524 | | 32,524 | | 32,524 |
| 26 | షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 1,43,67,020 | | 1,43,67,020 | | 1,43,67,020 |
| 27 | వీధి దీపాల తరలింపు నిమిత్తం మెట్రో నిధులు | 2,51,46,918 | | 2,51,46,918 | | 2,51,46,918 |
| 28 | ట్రైబల్ సబ్ ప్లాన్ గ్రాంట్ (TSP) | 3,14,068 | | 3,14,068 | | 3,14,068 |

| 27-05-2019 నుండి 9-6-2019 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక (3) | | |
|---|---|---|
| వ.నెం. | జమలు | మొత్తం (రూ) |
| 1 | పన్నులు | 1,59,51,623 |
| 2 | ఇతర పన్నులు | 1,81,12,347 |
| 3 | వృత్తి పన్ను | 7,06,63,486 |
| | మొత్తం | **10,47,27,456** |
| | ఖర్చులు | |
| 1 | జీత భత్యములు | 32,38,138 |
| 2 | గౌరవనీయ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పోరేటర్లు మరియు కో ఆప్టేడ్ మెంబర్ల గౌరవ వేతనములు మరియు కన్వేయన్స్ ఎలవెన్స్ | 4,03,200 |
| 3 | డ్వాక్వా మరియు సి.యం.ఇ.పై వర్కర్ల వేతనములు చెల్లింపులు | 2,75,19,880 |
| 4 | కాంట్రాక్టు వేతనములు | 8,000 |
| 5 | కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 12,39,280 |
| 6 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 29,84,603 |
| 7 | టౌన్ ప్లానింగ్ సెక్షన్ "సీ" బిల్లులు | 7,45,649 |
| 8 | పి. అర్.ఓ. సెక్షన్ "సీ" బిల్లులు | 76,325 |
| 9 | హెల్త్ సెక్షన్ "సీ" బిల్లులు | 12,33,040 |
| 10 | విద్యా శాఖ "సీ" బిల్లులు | 3,50,000 |
| 11 | సెక్రటరి సెల్ "సీ" బిల్లులు | 5,900 |
| 12 | వాయిస్ సెక్షన్ "సీ" బిల్లులు | 3,36,345 |
| 13 | ఎస్టేట్ సెక్షన్ "సీ" బిల్లులు | 22,67,543 |
| 14 | వాహనముల అద్దె చెల్లింపులు | 1,58,693 |
| 15 | టైర్ల కొనుగోలు | 4,64,399 |
| 16 | స్టేషనరీ మరియు ప్రింటింగ్ | 5,05,308 |
| 17 | ఎరండ్ లీవ్ ఎన్ క్యాష్ మెంట్ | 70,162 |
| 18 | హడ్కో లోన్ నిమిత్తం వడ్డీ చెల్లింపు | 4,45,79,967 |
| 19 | విమాన టిక్కెట్లు | 12,610 |
| 20 | టెలిఫోన్ బిల్లులు & ఇంటర్నెట్ ఛార్జీలు | 4,19,422 |
| 21 | టెండర్ నోటిఫికేషన్ / ప్రకటనల ఛార్జీలు | 52,00,000 |
| 22 | ఇన్ కం టాక్స్ చెల్లింపులు | 15,86,618 |
| | మొత్తం | **9,34,05,082** |

సం/- ఏలూరి అశోక్ మౌర్య,
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్,
నగరపాలక సంస్థ, విజయవాడ.

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

12/6/19 M3

12-6-19

RO